ఊరంతా తిరిగొచ్చినా బుచ్చిబాబుకి రెండుగదుల అద్దెకొంపమాత్రం దొరకలేదు. ఈ సురోమని కాళ్ళీడ్చుకుంటూ మళ్ళీ లాడ్జింగ్ చేరుకున్నాడు. అప్పుడే నాల్రోజుల్నించి లాడ్జింగ్‌లో ఉంటున్నాడు. అసలే డబ్బుల్లేవు. డిగ్రీతీసుకొన్న నాల్రేళ్ళకి ఈ ఊళ్లో పడేసేరు ఉద్యోగాని కెళ్ళంటు. ఇంటి నుంచి తెచ్చుకున్న నాల్గుడబ్బులు ఇప్పుడే అంటోతే నెలంతా ఎలా గడపాలి. రేపెలాగేనాసరే ఏదో ఒక ఇల్లు దొరకబట్టాలి. ఆఫీసులో సుబ్బారావ్ చెప్పేడు. ఎక్కడో రెండుగదుల ఇల్లుందని. రేపే వెళ్ళి కనుక్కోవాలి. హోటల్‌వాడు నాల్రోజులకి నలభై రూపాయలు లాగేసేడు. అంటే ఒక నెల అద్దన్నమాట. అనుకుంటూనే నిద్రాదేవి ఒడిలో తలదూర్చేసేడు.

* * *

అతిచీప్‌గా అరవై రూపాయలకే మూడుగదుల స్లేట్ ఇల్లు దొరకడం పరీక్షల్లో స్టేట్ ఫస్టొచ్చినట్టుగా ఫీలైయ్యేడు బుచ్చిబాబు. అయినా ఒకమూల అనుమానం పీకుతూనేవుంది. ముసల్దాని బోసినోటివల్ల నూటరవై రూపాయలు అరవై రూపాయల కింద వినిపించిందేమోతనకి. అందుకనే యెడ్వాన్స్ యిసానన్నా తీస్కోనంది. ఆఁ పరవాలేదంటు. నెలచివర అద్దిచ్చేప్పుడు నూటరవై అని గోలచేస్తే? అమ్మో యెడ్వాన్స్ యిచ్చేయాల్సిందే. వొద్దన్నా అక్కడెట్టి వొచ్చేస్తాను. అనుకుంటూ అరవై రూపాయలు పట్టికెళ్ళి.

"ఏవండి సుబ్బలక్ష్మమ్మగారు. మీరు యెడ్వాన్స్ తీస్కోనన్నా నాకుమాత్రం మనసొప్పటంలేదండి." అంటూ అరవై రూపాయలు అక్కడ టేబుల్‌పై పెట్టి "వస్తానండి" అంటూ వెళ్ళిపోయేడు. ఆరోజు ఆదివారం కావటంవల్ల ఇల్లు సర్దుకుంటున్నాడు ఇంతలో ఏదో క్రిందపడ్డట్టు చప్పుడైంది. ఏంటా అని చూసేప్పటికి ఒక అందమైన అమ్మాయి ఫొటో. ఎవరై ఉంటుదబ్బా ఈ అమ్మాయి. ఈ ఇంట్లో ఆ ముసల్దితప్ప ఇంకెవ్వరూలేరు. ఈవిడ కుమార్తై ఉంటుందా అంటే ఎక్కడా కన్పించలేదుగా మరి. లేకపోతే పట్నంలో చదువుకుంటోందేమో. ఆ ఫొటో అలా చూస్తూనే తెగ ప్రేమించేసేడు. ఎలాగేనా సరే ఈ అమ్మాయెవరో వెంటనే తెలుసుకోవాలనుకున్నాడు. అయినా ఇప్పుడే ఆవిడ్ని అడుగుతే బావుండదేమో! సాయంత్రం మాటల్లోదింపి ఈ అమ్మాయెవరో కదిపిచూస్తే సరి. అనుకుంటూ ఆ ఫొటో పట్టికెళ్ళి అల్పంలో తనఫొటో ప్రక్క పెట్టుకున్నాడు. సాయంత్రం లోపల ఆ ఫొటోని కనీసం ఓ ఏభై సార్లు చూస్తున్నాడు. ఇంతలో ఎవరో తలుపుకొట్టేటప్పటికి, ఫొటో దాచేసి తలుపు తీశాడు. ఎదురుగుండా సుబ్బలక్ష్మమ్మగారు కన్పించింది. "ఓ మీరా! రండి రండి" అంటూ అతిమర్యాదగా కుర్చీ చూపించాడు. ఆవిడ దగ్గరకి ఎలా వెళ్ళి ఈ విషయం కదపాలా అనుకుంటూంటేనే ఈవిడే రావడం ఎంతో ఆనందాన్ని కలిగించింది బుచ్చిబాబుకి. "ఆఁ ఇంతకీ ఎలావుంది బాబు ఇల్లు? బావుందా? మొన్నటిదాకా మా అమ్మాయుండేది. ఇల్లంతా తిరుగుతూ. చదువుకొనడానికి పట్నానికి వెళ్ళిపోయింది. నే ఒక్కర్తినే ఈ ఇంట్లో ఉండాలంటే భయం. ఎదో ఉద్యోగం చేసుకుంటూ నువ్వొక్కడివే ఉంటావు కదాని నీకు ఈ ఇల్లు అద్దెకిచ్చేను. మా అమ్మాయి వసంత ఇంకా నాలుగైదు నెలలదాకా రాదుట. అది మా అన్నయ్య ఇంట్లో ఉండి చదువుకుంటోంది" అంటూ చెప్తూంటేనే పనవ్వ పిలవటంతో "మళ్ళి వస్తా బాబు" అంటూ వెళ్ళిపోయింది. ఈ విషయాన్ని గురించి తనే అడగాలనుకున్నాడు. కాని విషయాలన్ని ఆవిడే చెప్పడంతో యింక అడగాల్సిన పనిలేకపోయింది. ఈ అమ్మాయి ఆవిడ కూతురే నన్న మాట. పేరుకూడా యెంత బావుంది వసంతట. పేరుకు తగట్టేవుంది ముఖం కూడా. "వసంతగాలికి పలపులు రేగా

వరించుబాలిక మయూరికాదా" అనుకుంటూ మళ్ళీ ఫొటోనిచూస్తూ, గుండెల మీద పెట్టుకొని నిద్రపోయేడు. ఆ ఫొటో గుండెలమీద పెట్టుకొనకపోతే నిద్రరావడం లేదు బుచ్చిబాబుకి. రోజూ వసంత బుచ్చిబాబు కల్లోకొచ్చి చిలిపి చేష్టలతోటి, కొంటె చూపులతోటి కవ్విస్తూ అల్లరి పడుతోంది. ఫొటో చూడకుండా క్షణం వుండలేక పోతున్నాడు. ఆఫీసులోకూడా ఫొటో పట్టుకు పోతున్నాడు.

ఒకరోజు సడన్‌గా బుచ్చిబాబు ఆఫీసు నుంచి రాగానే సుబ్బలక్ష్మమ్మగారు చెప్పిన మాటలు వినగానె బుచ్చిబాబు, వసంత పుష్పక విమానంమీద వెళుతున్నట్టనిపించింది. సాయంత్రం ఐదింటికల్లా వసంత వొస్తోందిట. ఐదింటికి స్టేషన్కి ఎవర్నేనా పంపించంటు ఉత్తరం రాసిందట. వెంటనే ఆఫీసు ఫైళు అన్నీ ఇంట్లోపడేసి అతిగా ముస్తాబై సుబ్బలక్ష్మమ్మగారి దగ్గరకొచ్చి "మీకెందుకండి శ్రమ. నేవెళ్ళి మీ అమ్మాయిని తీస్కొస్తానుగా" అన్నాడు. "ఆఁ మా అమ్మాయి నీకు తెలుసాబాబు" అని సుబ్బలక్ష్మమ్మగారు అనేసరికి 'అయ్యో నాకు తెలవని వారెవరండి. ఆయినా ఆవిడ మీ కూతురేకదండి. ఆ మాత్రం గుర్తుపట్టలేనా' అంటూ "యింతకీ ఎవఁంటారు" అని అగేడు బుచ్చిబాబు. "నేనేవంటాను బాబు. అసలే ముసల్దాన్నీ ఎలా వెళ్ళాలా అనాలోచిస్తున్నాను. నువ్వే వెళ్ళి తీస్కొస్తానంటే అంతకంటేనా బాబు" అంది. ఇంక బుచ్చిబాబు పరిస్థితి ఎలా వుంటుందో మీరే ఆలోచించండి. సరిగ్గా అయిదింటికల్లా స్టేషన్కి చేరుకున్నాడు. ఇంకో రెండు నిముషాల్లో రైలువస్తోంది అని ఎనౌన్స్ చెయ్యగానే బుచ్చిబాబు గుండె సెకనికి వెయ్యిసార్లు కొట్టుకుంటోంది. ఇంతలో రైలు ప్లాట్‌ఫారంమీదాగింది. అట్నించి యిటు యిట్నించి అటు ప్లాట్‌ఫారం అంతా వెతికేడు. ఎక్కడా వసంత కన్పించలేదు. ఏదో వస్తోచ్చి రాలేదేమో. రేపు రావచ్చు. రేపు మళ్ళీ వద్దాంలే అనుకుంటూ ఇంటికొచ్చేడు. "ఏం బాబూ! ఇంతసేపయిందా? స్టేషన్‌కి వెళ్ళలేదా? మా వసంతని మా అన్నయ్యే తీసుకొచ్చాడు. అమ్మాయ్ వసంతా! ఇలారా!" అంటూ పిలిచేసరికి పన్నెండేళ్ళ అమ్మాయి పరిగెత్తుకుంటూ వచ్చింది. "ఈ అమ్మాయే మా వసంత" అంది. "ఏంటీ ఈ అమ్మాయి మీ అమ్మాయి వసంతా?" అని ఒక్కసారి లోపలికెళ్ళి "మరి ఈ అమ్మాయెవరు?" అంటూ ఫొటో పట్టుకొచ్చేడు. ఆ ఫొటో చూసి "అరే! ఈ ఫొటో నీదగ్గరకెలా వచ్చింది? పోయిందనుకున్నా! ఈ ఫొటో నా పెళ్ళి చూపులకి తీయించుకుంది" అంటూ బోసినవ్వులమధ్య చెప్పింది మామ్మగారు. ●

"రావుగారూ! ఎమ్మే పాసయ్యారు. ఐదేళ్లుగా ఉద్యోగం చేసుకుంటున్నారు- హాయిగా పెళ్ళిచేసుకోకూడద్దండీ ఈ స్వయంపాకాలూ అవీ కట్టిపెట్టి?"

"అప్పుడే తొందరేముందండీ?

"తొందరెందుకు లేదండీ! ఇప్పుడు మీ వయస్సు ఇరవై ఎనిమిదేళ్ళుకదా! మీరు వెంటనే రెండేళ్ళలోగా పెళ్ళిచేసుకుంటే మీ అర్ధాంగితో రెండేళ్లుమాత్రమే అనం

అవధానుల జగన్నాథరావు

మయమైన జీవితం గడిపినట్లవుతుంది తెలుసా?"

"ఎలాగో?"

"మీరు మీ ముప్ఫయవ యేట పెళ్ళి చేసుకొని నలభైదాకా రసమయ జీవితం గడిపారనుకుందాం. నలభై దాటింతర్వాత ఎవరిదైనా గాడిద బ్రతుకేగదా?"

"సరే చెప్పండి!"

"ముప్ఫయినుండి నలభైకి పదేళ్ళు. ఆ పదేళ్ళలో మీకు పుట్టబోయే యిద్దరు నలుసులూ రెండేళ్ళు తినేస్తారు. మీ ఆఫీసు టూర్లకీ, మీ ఆవిడ పుట్టింటి ప్రయాణాలకీ ప్రతినెలా తీసుకొనే మూడు రోజుల కేజువల్ లీవుకీ (మీ ఆవిడ తీసుకునే) అడపా దడపా వచ్చే అనారోగ్యాలకీ కలిపి మరో రెండేళ్ళు తీసేయండి. అంటే ఆ పదేళ్ళలో మీకోసం మిగిలేది ఆరేళ్ళు మాత్రమే."

"అయ్యా బాబోయ్."

"ఇంకా వినండి! ప్రతి రోజులో 8 గంటలు ఉద్యోగానికీ మరో రెండు గంటలు ఆఫీసుకి రాడానికీ పోడానికీ, మరో

శ్రీటెక్స్
ఫ్యాబ్రిక్స్
ఇంటింటి
అవసరాలకు...
ఇంటిల్లపాది
ఆనందానికి...

శ్రీటెక్స్
దుప్పట్లు
శ్రీటెక్స్
తువ్వాళ్ళు
శ్రీటెక్స్
ఫర్నిషింగ్స్

అందానికి...
ఆకర్షణకి...
మన్నికకు...నమ్మికకు
మేలైన రంగులకు
వాడండి!

nvkr Bachi

Sheet Ex షీట్స్

ఉత్పత్తిదారులు
ఓ.జి.టెక్సటైల్స్
(ప్రై) లిమిటెడ్.
సేలం-636006